తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
2 మే 2024
సంపుటి : 01
సంచిక : 334
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా

కెసిఆర్ బెదిరింపులకే లొంగలేదు

- రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర
- రిజర్వేషన్ల రద్దుకూ కుట్రలు
- పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- గుజరాత్ వాళ్లకు లొంగుతానా
- జగిత్యాల జనజాతర సభలో మోడీపై రేవంత్ నిప్పులు



తరంగాలు-జగిత్యాల

దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెట్టారని -మిగతా 2 లో

## తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్




తరంగాలు-హైదరాబాద్,
లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్నది. -మిగతా 2 లో



## వారణాసిలో 13న మోడీ నామినేషన్

- భారీ ర్యాలీ నిర్వహించేలా ఏర్పాట్లు

తరంగాలు-వారణాసి

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే -మిగతా 2 లో



## దిశ ఎన్‌కౌంటర్‌లో కీలక పరిణామం

- సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే

తరంగాలు-హైదరాబాద్,
రిజె 'దిశ' ఎన్‌కౌంటర్ కేసులో సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై పలువురు అధికారులు హైకోర్టు సింగిల్ బెంచ్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ వాదనల అనంతరం సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై విజయసేన్ రెడ్డి బెంజ్ స్టే ఇచ్చింది. 10 మంది పోలీసు అధికారులు ఈ ఎన్‌కౌంటర్ ఘటనలో -మిగతా 2 లో



## లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుస్తాం

- బిజెపికి పెరుగుతున్న ప్రజామద్దతు
- కాచిగూడ ప్రచారంలో కిషన్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలిచేది బీజేపీనే అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ప్రజా మద్ధతు రోజురోజుకీ పెరుగు తోందన్నారు. సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తున్న ఆయన.. బుధవారంనాడు కాచిగూడలో గల్లీగల్లీ తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో రేవంత్, కేసీఆర్ తొండాట ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. చీప్ ట్రిక్స్‌తో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ మాటలను ఇప్పుడు తెలంగాణ ప్రజలు నమ్మడం లేదన్నారు. దేశానికి సంబంధించిన ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకోరన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, మోదీకే ఓటు వేస్తామని రాష్ట్రంలోని చాలా గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని అన్నారు. సెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. మోసపూరితమైన ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ బండారాన్ని ప్రజలు గమనించారని, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజల వద్దకు వెళ్తున్న నాయకులను నిలదీస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలపై అడిగితే -మిగతా 2 లో



## లోక్‌సభ ఎన్నికల బరిలో 525 మంది పోటీ

- సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది
- అత్యల్పంగా 12 మంది పోటీ
- ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్,
: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యిందని, ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు -మిగతా 2 లో

# ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ కోసం పోరాడుతా

- తెచ్చుకున్న తెలంగాణను ఆగం కానివ్వను
- కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ కెసిఆర్



తరంగాలు-మహబూబాబాద్

తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా అని కేసీఆర్ తేల్చిచెప్పారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ లో కేసీఆర్ ప్రసంగించారు. ఈ దేశంలో నరేంద్ర మోదీ ఏమన్న పని చేసిండా..? అంటే ఏం లేదు. రూ. 15 లక్షలు ఇస్తామన్నాడు.. వచ్చాయా?? బేటీ పడావో బేటీ బచావో, అమృత్ కాల్, మన్ను కాల్.. మషానం కాల్ అన్ని నినాదలే తప్ప ఏ ఒక్క పని జరగలేదు. నరేంద్ర మోదీ గోదావరిని ఎత్తుకుని పోతా అంటే సీఎం నోరు మూసుకుని ఉన్నాడు. ఇప్పటికే కృష్ణా నదిని కేఆర్ఎంబీకి అప్పజెప్పారు. ఇవాళ ఖమ్మం పట్టంలో మురికి నీళ్లు వస్తున్నాయి. మహబూబాబాద్ నియోజకవర్గంలో డోర్నకల్, నర్సంపేటలో భయంకరంగా మంచినీళ్ల -మిగతా 2 లో

## రైతురుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

-బిఆర్ఎస్, బిజెపిలవి దుష్ప్రచారాలు
-కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కోమటిరెడ్డి



**తరంగాలు-నల్గొండ,** సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగా ఆగస్ట్ 15 కల్లా రైతులకు రుణమాఫీ చేసి చూపసుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భావోద్వేగంగా -మిగతా 2 లో

## వారణాసిలో 13న మోడీ నామినేషన్

(మొదటి తరువాయి)

13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్నికల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రత్యర్థిగా యూపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. వారణాసి లోక్‌సభ స్థానానికి ఎన్నికల చివరి దశ.. అంటే ఏడో దశలో.. జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది. అందుకోసం మే 7వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు ఒక రోజు ముందు మోదీ నామినేషన్ వేయనున్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్‌ను ఏర్పాటు చేసింది

## దిశ ఎన్‌కౌంటర్‌లో కీలక పరిణామం

(మొదటి తరువాయి)

పాల్గొన్నారని, వీరందరిపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి విచారణ జరపాలని గతంలో కమిషన్ తెలిపింది. పోలీస్ అధికారులు సురేందర్, నరసింహా రెడ్డి, షేక్ లాల్ మదార్, సిరాజుద్దీన్, రవి, వెంకటేశ్వర్లు, అరవింద్ గౌడ్, జానకీ రామ్, బాలు రాథోడ్, శ్రీకాంత్ ఆ జాబితాలో ఉన్నారు. వీరిపై ఐపీసీ 302, సెక్షన్ 201 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ జరపాలని కమిషన్ తెలిపింది. ఈ నివేదికపై అప్పటి షాద్‌నగర్ సీఐ శ్రీధర్‌తో పాటు తహసీల్దార్లు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్‌కౌంటర్ తర్వాత జరగాల్సిన ప్రొసిజర్స్‌లో లోపాలు ఉన్నాయన్న కమిషన్..'దిశ' నిందితులను ఉద్దేశపూర్వకంగానే కాల్పులు జరిపారని రిపోర్టు ఇచ్చింది. ఎన్‌కౌంటర్ వాడిన పిస్తోళ్ల వివరాలు కూడా సరిగ్గా లేవని నివేదికలో పేర్కొన్న కమిషన్.. అప్పటి ఎన్‌కౌంటర్‌ను పూర్తిగా తప్పుబట్టింది. కమిషన్ రిపోర్ట్‌పై బుధవారం హైకోర్టు స్టే ఇచ్చింది. దిశా నిందితుల ఎన్ కౌంటర్ కేసులో పోలీసు అధికారులకు ఊరట లభించింది. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు స్టే విధించింది.. దిశ ఎన్ కౌంటర్ కేసులో పోలీసులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిర్పూర్కర్ కమిషన్ సూచించిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ రిపోర్టుపై ఏడుగురు పోలీసులు, షాద్ నగర్ తహసిల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక సరిగ్గా లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇవాళ విచారించిన హైకోర్టు.. కమిషన్ నివేదిక సరిగా లేదని స్టే విధించింది. షాద్ నగర్ తహసీల్దార్ ను అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది.

## లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుస్తాం

(మొదటి తరువాయి)

తాను మాట్లాడలేనని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. దొంగ వీడియోలతో బీజేపీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఓడిపోతామని భయంతో కాంగ్రెస్ ఈ విధంగా నీచానికి దిగజారిందని మండిపడ్డారు. దళిత, గిరిజన, బీసీలతోపాటు అగ్రవర్ణాల పేదల గురించి ఎలాంటి అవాకులు చెవాకులు పేలినా సహించేది లేదని హెచ్చరించారు.


## లోక్‌సభ ఎన్నికల బరిలో 525 మంది పోటీ

(మొదటి తరువాయి)

బరిలో ఉన్నట్లు వివరించారు. అభ్యర్థుల సంఖ్య దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశారని.. దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు

## తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

(మొదటి తరువాయి)




రాష్ట్రంలో నాలుగో దశలో ఎన్నికలు మే 13న జరుగనున్న విషయం తెలిసిందే. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వడగాలులు, ఎండల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు పోలింగ్ సమయాన్ని ఈసీ పెంచింది

# నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా

(మొదటి తరువాయి)

ఆరోపించారు. కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ న్యాయం చేయాలని చూస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ 400 వందల సీట్లు అంటుందని ఆరోపించారు. ప్రశ్నించినందుకు తనపై మోదీ అమిత్ షా కుట్ర చేశారని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ తనపై కేసు పెట్టిందని తెలిపారు. ఈడీ, సీబీఐతో పాటు ఢిల్లీ పోలీసులు తమని భయపెట్టాలని చూస్తున్నారని, గతంలో కేసీఆర్ నూ ఇలాగే భయపడితే జనం బుద్ధి చెప్పారని అన్నారు. ఢిల్లీలో పోలీసులు, సీబీఐ ఉండొచ్చని తన దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని తెలిపారు. తనను అరెస్టు చేయడానికి మీకు పీఎం పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొదటిసారి సీఎం అయ్యాను పీఎంకు గౌరవం ఇస్తానని వెల్లడించారు. మెట్రో రైలు, మూసీ ప్రక్షాలనకు నిధులు ఇవ్వండని అడిగితే అణా పైసా ఇవ్వలేదని, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు అదనంగా అడిగితే ఇయ్యలేదని విమర్శించారు. పార్లమెంట్ లో మోదీ తెలంగాణను అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమన్నారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని అన్నారు. ప్రజలపై స్వారీ చేసేందుకు బిజెపి రెడీగా ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసులతో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లయినా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య ఈ ఎన్నికల్లో పోటీ జరుగుతోందని అన్నారు.. ప్రెస్ మీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు అని రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు రెండు రోజుల క్రితం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ చేశారు. మే 1వ తేదీన హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై రేవంత్‌రెడ్డి మరోసారి మోదీ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పోలీసులతో తనను భయపెడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కేసులు పెట్టినా తాను లొంగలేదని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లొంగబోనని స్పష్టం చేశారు. కేసీఆర్ జైలుకు పంపినా భయ పడలేదని అన్నారు. మోదీ కనుసన్నల్లో ఈడీ, సీబీఐ ఉండొచ్చని.. కానీ తనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. తమ ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రద్దు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ముక్తా భారత్ అంటే తెలంగాణను అవమానించడమేనని చెప్పారు. బీజేపీ బండారం త్వరలోనే బయట పెడుతానని హెచ్చరించారు. ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపిగా గెలిపించాలని కోరారు. జనజాతర సభలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ కోసం పోరాడుతా

(మొదటి తరువాయి)



సమస్య వస్తుంది. ఎనిమిదేండ్ల పాటు మంచిగా ఉన్న కరెంట్ ఎక్కడ..? భగీరథ ఎక్కడ పోయిందని ఆలోచించాలి. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను గౌరవించలేదు. కానీ బీఆర్‌ఎస్ హయాంలో బంజారా భవన్, సేవాలాల్ భవన్ కట్టుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు పెట్టుకున్నాం. గిరిజన తండాలన్నీ జీపీలు చేశాం. కాబట్టి గిరిజన బిడ్డలు మీ యొక్క ప్రతాపం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చూపించాలి అని కేసీఆర్ కోరారు. ల్గ÷తులకు కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. మేం 15 వేలు ఇస్తమన్నడు. 15 వేలు రాలే.. పాత పది వేలు రాలేదు. ఒక్క ఉచిత బస్సు తప్ప ఆరు గ్యారెంటీలను ఆగం చేశారు. మంచినీళ్లు, కరెంట్ బాధ ఉంది. వడ్లు కొనే పరిస్థితి లేదు. వడ్లకు బోనస్ లేదు. వచ్చే పరిస్థితి కూడా లేదు. ఈ ఎన్నికల్లో మీ అందరూ ఏకమై యువకులు, లంబాడా మేధావులు, గిరిజనులు ఆలోచనతో పని చేయాలి. ఆలోచనతో పని చేస్తే ముందుకు పోయి విజయం సాధిస్తాం. బీఆర్‌ఎస్ ఉన్నప్పుడ ఎట్లుండె.. కాంగ్రెస్ పాలనలో ఈ ఐదు నెలలు ఎట్లుంది అని విచక్షణతో ఆలోచించాలి. తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా. ఎన్నికల కమిషన్ నిషేధం వల్ల ఎక్కువ మాట్లాడలేకపోతున్నాను. మాలోత్ కవిత మచ్చ లేని మనిషి.. గత ఐదేండ్లు ఎంపీగా బ్రహ్మాండంగా పని చేసింది. ఈ సారి కూడా అవకాశం ఇస్తే తెలంగాణ హక్కులు కాపాడేందుకు, నిధులు రాబట్టేందుకు, తెలంగాణను ముందుకు తీసుకుపోవడానికి మీ సేవకురాలిగా పని చేస్తది. ప్రతి క్షణం ప్రజల కోసం.. ప్రతి క్షణం ప్రగతి కోసం.. ప్రతి మాట ప్రజల కోసం.. ప్రతి అడుగు ప్రజల కోసం అన్నవిధంగా బీఆర్‌ఎస్ పని చేస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు.

## రైతురుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)



ప్రసంగించారు. గల్లీ నుంచి నన్ను ఢిల్లీ వరకు పంపిన మీకు నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువే. కాంగ్రెస్ కార్యకర్తల కోసం నా ప్రాణాలైన ఇస్తా. నాకు కొడుకు లేడు.. మీరే నా వారసులు.. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో నా సొంత డబ్బులతో 35 ఏసీలు పెట్టించిన. సీఎం వద్ద ఏ పని కావాలన్నా నేను చేసుకొస్తా.. భారీ మెజార్టీ మీరు ఇవ్వండి. కాబోయే ఎంపీ రఘు వీర్‌తో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో మీ కోసం పని చేస్తాం. పేద పిల్లల చదువు బాధ్యత ప్రతీక్ పౌండేషన్ తీసుకుంటుందని మంత్రి తెలిపారు. నీటి కరువుకు కారణం బీఆర్‌ఎస్ పార్టీనే అని ఆరోపించారు. 2004లో 33 కిలోమీటర్ల ఎస్-ఎల్‌బీసీ పూర్తి చేస్తే కేసీఆర్ ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేశారని విమర్శించారు. మూడేళ్లలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో రెండు వందల ఎకరాల్లో పది వేల ఇల్లు కడుతామన్నారు. కేటీఆర్, కేసీఆర్ మానసిక పరిస్థితి దిగజారి పోయిందని వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టే అని అన్నారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని, రాహుల్ ప్రధాని అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆగస్టు పదిహేనులోపు రైతు రుణమాఫీ చేయకపోతే దేనికైనా సిద్ధమే అని సవాల్ విసిరారు. అగ్గిపెట్టె రావు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు

## అయోధ్యరాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి

### -ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముర్ము



తరంగాలు-అయోధ్య, అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్ము అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘరీ దేవాలయాన్ని వెళ్లి.. హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. సాయంత్రం సూర్య మహా హరతి కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైలు సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైలు సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని.. ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే అయోధ్య నిర్మాణం తరవాత సందర్శించిన వారిలో ముర్ము తొలి రాష్ట్రపతిగా చరిత్ర కెక్కారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని గద్దె దించండి

-సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్....
-సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు...



**తరంగాలు న్యూస్ తొర్రూరు...**
కార్మికుల హక్కులను కాలరాశి కార్మికుల జీవితాలను చిందరం చేసిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ కార్మికులకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రం, తొర్రూర్ మున్సిపాలిటీ నుండి ,కూరగాయల మార్కెట్ మీదుగా ,బస్టాండ్ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి, పట్టణంలో, గ్రామాలలో సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, కార్మిక వర్గం యజమాన్యం పై విజయం సాధించినటువంటి రోజు, కార్మిక హక్కుల్ని కాపాడుకోవడం కోసం పని గంటల భారం తగ్గిస్తూ శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని శ్రమను దోచుకునే దోపిడి వర్గాన్ని మెడలు వంచి సాధించుకున్నటువంటి హక్కుల్ని కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం సమయాక్తంగా ఉండాలని , అవినీతి నీచ రాజకీయాలను త్రులనాడి స్వచ్ఛమైన వ్యవస్థను నెలకొలపాలని సమసమాజ స్థాపన కోసం అంకురార్పణ చేయాలని ఐక్య సంఘటన కార్మిక కర్షక రైతాంగ సమరశీల పోరాటాలు రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ప్రజా సమస్యలు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మిక వర్గం మొత్తం ఉద్యమాల్లోకి వచ్చి పోరాడాలని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా అనునిత్యం కార్మికులు పేదల పక్షాన పోరాడుతుందని వారు గుర్తుకు చేశారు. ఆ సమస్యల సాధన కోసం బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలను తిరిగి పునరుద్ధరించుకోవడం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని వారు అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని ఎనిమిది గంటల పని పోయి 12 గంటల పని విధానం అమలవుతుందని, కనీస వేతనం శ్రమకుతావుగా పారితోషికాలు ఉండవని అసంఘటిత కార్మికులు అందరూ రోడ్డున పడతారని, రాజ్యాంగ వ్యవస్థను రద్దుచేసి మన ధర్మ శాస్త్రాన్ని తీసుకువస్తారని, ప్రజాస్వామ్యాన్ని కూరి చేస్తారని ఇదంతా కార్మికులకు పేదలకు ప్రజాస్వామిక శక్తులకు వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇప్పటికైనా కార్మిక కర్షక పేదలు అందరు కలిసి ప్రమాదకర మతోన్మాద బిజెపిని ఓడించాలని వారు అన్నారు. కంటయపాలెం అమ్మాపురం, గుర్తూరు, పోలేపల్లి గోపల గిరి, చర్లపాలెం, ఖానాపురం కపూర్య తండా తదితర గ్రామాలు, తొర్రూరు డివిజన్ కేంద్రంలో మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మికులు హమాలీలు అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూర్ మండల కన్వీనర్ జమ్మల శ్రీను, కొమ్మనబోయిన యాకయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ముదేవేందర్, సోమిరెడ్డి, సాంబయ్య, స్వామి, గజ్జి రామ్మూర్తి, దోనక దర్గయ్య, వెంకట్ రెడ్డి, సారయ్య, పెయింటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాగరాజు ,కార్యదర్శి సైదులు, ప్రవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనీల్, నజీర్ , ఆర్.ఎం.పి మండల అధ్యక్షులు హనుమంతు, విశ్వనాథం, సిపిఎం సిఐటియు అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు జితేందర్ రెడ్డి , రాము, వెంకట్ రెడ్డి , నిమ్మల సోమయ్య పొడగంటి శేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనం కోసం జనయేత్రి జనంతోనే జనయిత్రి

-ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి.
-డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తారీకున మిర్యాలగూడ లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మేడే రోజు చైతన్య నగర్ లో చౌదరి ఫంక్షన్ హాల్ లో నడుస్తున్న పతంజలి నిత్య యోగ సెంటర్ వారు మరియు జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంజలి యోగ సెంటర్ నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. ఈరోజు ఈ వైద్య శిబిరంలో సుమారు 70 మందికి బీపీ షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. మిర్యాలగూడ లోని విజన్ కంటి వైద్యశాల నిర్వాహకులు జాఫర్ మాట్లాడుతూ ప్రజలు వైద్య శిబిరాలలో పాల్గొని తమకు ఉన్న జబ్బులో సంబంధించి ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవడానికి జనయేత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. జనయేత్రీ ఫౌండేషన్ కార్య నిర్వాహ అధ్యక్షుడు పోగుల సందీప్ మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి సభ్యులుగా చేరి తమ సంస్థ కి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ శ్రీనివాస్ కిరణ్ రెడ్డి నాగిరెడ్డి యోసన్న రెడ్డి మంగాదేవి లక్ష్మి జ్యోతి రమ కుమారి వసంత పద్మ రాజ్యలక్ష్మి విజయ అరుణ అలివేలు జయ సౌమ్య నాగరాణి లావణ్య మరియు జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి యాదగిరి కృష్ణ సాహిర్ సాయి అఖిల్ చరణ్, మదీహ ఫాతిమా, వరలక్ష్మి, నసీమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కళ్లెం గ్రామ బిఆర్ఎస్, బీజేపీ నాయకులు

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి...





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని లింగాలఘనపూర్ మండలం కళ్లెం గ్రామానికి చెందిన సుమారు 100మంది బిఆర్ఎస్, బీజేపీ పార్టీలనుండి నాయకులు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి మ్మెల్లేశం, పాలకేంద్రం అధ్యక్షులు నకీర్తి శ్రీనివాస్, మంతోనిగూడెం ఉప సర్పంచ్ చిక్కుడు రమేష్, అడ్వకెట్ గ్యాదరి ఉపేందర్, మాజీ వార్డు మెంబర్ సిద్దులు, శంకరయ్య, స్వామి, సత్తయ్య, రూబెల్, కర్ణాకర్, మాజీ పిఎసీఎస్ డైరెక్టర్ మినయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కళ్లెం ఎంపిటిసి కృష్ణవేణి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యపురం మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్ ను సన్మానించిన నాగుర్ల



**తరంగాలు /నడికూడ:**
నడికూడ మండలానికి చెందిన ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ లోకటి నగేష్ కుమార్తె లోకటి గాయత్రి నిన్న విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో 10/10 జి పి ఏ సాధించిన సందర్భంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, రైతు రక్షణ సమితి నడికూడ మండల అధ్యక్షుడు వాంకే రాజు, ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు కుడ్ల సంజీవ రావు, శ్రీహరి, ప్రభాకర్, జగన్, శ్రీనివాస్, ఇరువాల శ్రీకాంత్, కుడ్ల కిషన్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నర్సక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించిన..

- నర్సక్కపల్లి గ్రామం ఎంపిటిసి బుర్ర దీప...



**తరంగాలు /నడికూడ:**
బుధవారం ఈరోజు నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో 19,20,21 బూత్ లో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సక్క పల్లి గ్రామ ఎంపీటీసీ బుర్ర దీప ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కి మద్దతుగా కావ్య విజయమే లక్ష్యంగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నర్సక్కపల్లి గ్రామంలో వివిధ బూతులలో ఉన్న బూత్ సభ్యులతో కలిసి ప్రచారం చేసిన నర్సక్కపల్లి ఎంపిటిసి బుర్ర దీప ఈ కార్యక్రమంలో ఆవుల స్వప్న, ముంజ రమ, ఆవుల సరిత, జుక్క జువ్వ లక్ష్మి, తలగంప్ప తేజ, బుర్ర రజిత, జుక్క జువ్వ సుమలత, ఆవుల రమ మరియు బూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకై కృషి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మండలం యాగ్గర్ పల్లి గ్రామంలో మేడే సందర్భంగా ఐఎన్టిసి ఆధ్వర్యంలో హమాలీ వర్కర్స్ నిర్వహించిన మేడే కార్యక్రమంలోస్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ఐక్యత కోసం, కార్మికులకు హక్కుల కోసం 1886 సంవత్సరంలో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులందరూ భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి ఎంతోమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. పనికి తగ్గఫలితం, శ్రమకు తగ్గ వేతనం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఐ ఎన్ టి యుసి అధ్యక్షులు నక్క నగేష్, కార్యదర్శి బంటు రామచంద్రు, యాదిగిరిపల్లి ఎంపీటీసీ అప్పబోయిన, ఎస్సీ సెల్ రాష్ట్రఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, వెంకటయ్య, ఐఎన్ టి సి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్, జిల్లా వెంకటేశ్వర్లు, రామంజి శంకర్, రవి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను పనుల్లో చేర్చుకోవడం నేరం

**-సీనియర్ సివిల్ జడ్జి, సురేష్.**



**తరంగాలు న్యూస్ మహబూబాబాద్....**
పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో చేర్చుకోవడం చట్టరీత్యా నేరమని అందుకు కఠిమైన చట్టాలు అమలులో ఉన్నాయని, బడి ఈడు పిల్లలందరూ చదువుకోవాలని, వారు పనిలో కాకుండా పాఠశాలలో ఉండాలని, అలాయితేనే కార్మిక చట్ట ప్రయోజనాలను కాపాడిన వారమౌతామని, అదేవిదంగా భవన నిర్మాణ కార్మికులకు మరియు ఇతర ప్రమాదకర పనుల్లో పనిచేసే కార్మికులకు యాజమాన్యం అన్నిరకాల రక్షణ చర్యలు తీసుకోవాలని అదేవిదంగా అనేక చట్టాల గురించి వారికి వివరించి ముందు జరుగబోయే నేరాలను తగ్గించాలని ఈరోజు జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో "మే డే" ను పురస్కరించుకుని జరిగిన న్యాయ చైతన్య సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అరుణ, కోర్ట్ లైజన్ ఆఫీసర్ సంపత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు శంకర్ మెస్త్రీ మరియు కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రామికుల పక్షానా పోరాడేది ఎర్రజెండా ఒక్కటే

**-సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు**
**-మే డే సభలో సిపిఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు**



**పినపాక /తరంగాలు**
కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు అన్నగారిన శ్రామిక వర్గం పక్షాన నికరంగా పోరాటం నిర్వహించేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు పేర్కొన్నారు. మే డే సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేసి సభలు సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా ఆవిర్భావమే అమరవీరుల రక్తతర్పణతో జరిగిందని హక్కుల కోసం జరిగిన పోరాటంలో త్యాగానికి సమస్యల పోరాటాలకు మేడే సజీవ సాక్ష్యం అని పేర్కొన్నారు పాలక పార్టీలు ఓట్లు సీట్లు కోసం తప్ప సమాజ మార్పు కోసం పనిచేయడం లేదని దోపిడీ నిర్మూలన సమానత్వం ఎర్రజెండా రాజ్యంలోనే సాధ్యమని పేర్కొన్నారు కమ్యూనిస్టులు సిపిఎం బలంగా ఉన్ననాడు దేశవ్యాప్తంగా ప్రజా అనుకూల చట్టాలు తయారు చేయబడ్డాయని అటువంటి చట్టాలకి నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని విమర్శించారు ఆర్థిక వ్యవస్థలో అసమానతలు లేని ప్రగతిని సాధించాలంటే సిపిఎం చెబుతున్న ఆర్థిక విధానాల అమలు తప్ప మరొక మార్గం లేదని పేర్కొన్నారు సంక్షేమ పథకాల పేరుతో పేదలకు ఇచ్చేటువంటి రాయితీలను సైతం ప్రభుత్వాలు రోజురోజుకీ రద్దు చేస్తున్నాయని విమర్శించారు కులం మతం ప్రాంతీయ అసమానతలు ఆర్థిక అసమానతలు లేని మంచి సమాజం కోసం విద్యా ఉపాధి మెరుగైన వైద్యం పంటలకు గిట్టుబాటు ధరలు కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కనీస వేతనాలు అమలు చేయగలిగే సిద్ధాంతం నిబద్ధత కలిగింది సిపిఎం మాత్రమేనని పేర్కొన్నారు నేడు రాజకీయాల్లో డబ్బు మతం కులం విచ్చనక అంశాలను ఉపయోగించి బూర్జువా పార్టీలు అధికారాన్ని అనుభవిస్తున్నాయని వారికి అధికారం అనేటువంటిది కొద్ది మంది సంపన్నులకు దేశ సంపద దోచి పెట్టడానికి ఉపయోగపడుతుందని సిపిఎం పేర్కొన్నది సిపిఎం పార్టీని కార్మిక ప్రజా పోరాటాలను బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు వివిధ గ్రామాల్లో జరిగిన మేడే జెండా ఆవిష్కరణలు పార్టీ మండల కమిటీ సభ్యులు , సర్ప సత్యం బిలపాటి శంకరయ్య కనితి రాము అడమయ్య సిఐటియు నాయకులు ఇల్లందుల పిచ్చయ్య గాంధర్ల ధనంజయ్ ఉప్పల సాంబశివరావు ప్రశాంత్ సాంబశివరావు తదితర నాయకులు పాల్గొన్నారు. అభినందనలతో కొమరం కాంతారావు సిపిఎం మండల కార్యదర్శి


# హక్కుల కోసం కార్మికులు పోరాటాల కదం తొక్కాలి

**- మోసగాళ్లకు ఓడించి బుద్ధి చెప్పాలి**
**- మిర్యాలగూడలో ఘనంగా మేడే ఉత్సవాలు**
**- కదిలీన కార్మిక లోకం... భారీ ర్యాలీ**
**-సభలో జూలకంటి రంగారెడ్డి**




**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
కార్మికులను నిర్వీరం చేసే చట్టాలు రద్దు చేసేంతవరకు కార్మికులు బలమైన పోరాటాలు చేయాలని అఖిల భారత రైతు సంఘం జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు మేడే ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా రంగంలో పనిచేసే వేలాది మంది కార్మికులు భారీగా తరలివచ్చారు పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 18 గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు ఆనాడు కార్మికులు ఐక్యంగా ఉండి ప్రాణ త్యాగాలు చేసి పోరాటాల ద్వారా ఎనిమిది గంటల పని విధానాన్ని తెచ్చుకున్నారని గుర్తు చేశారు కానీ మోడీ ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేసేందుకు కార్మిక చట్టంలో మార్పు తీసుకొస్తున్నారని దానిని కార్మికులు వ్యతిరేకించి బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 8 గంటల పని విధానానికి బదులు 12 గంటలు పని విధానం అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా తూట్లు పొడిచే విధంగా చట్టాలలో మార్పు తీసుకొస్తున్నారని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు కార్మికులు భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టాలని కోరారు. రైతు ఉద్యమాలతోనే రైతు వ్యవసాయ చట్టాలు వెనక్కి పోయాయని అదేవిధంగా కార్మికులు పోరాట బాట పట్టాలని కోరారు. పేదవాడి పై ధరల భారం మోపి జీవనం కష్టంగా మార్చిన మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని మతం పేరిట ప్రజల్లో సెంటిమెంట్తో ఓట్లు రాబట్టేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అలాంటి మోసగాళ్లను ఓడించాలన్నారు. కార్మిక చట్టాలు పక్కన విధంగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందే వరకు ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, భావండ్ల పాండు, పరశు రాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలే బోయిన వరలక్ష్మి, ఎండి అంజద్, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, పిలుట్ల సైదులు, ఊర్మిళ, రొంది శ్రీను , గుణగంటి రామచంద్ర లింగమయ్య, నంద్యాల వేణుదర్ రెడ్డి, కోడి రెక్క మల్లయ్య, బి ఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం మాజీ ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు.





**పినపాక /తరంగాలు**
తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 13వ తారీకున జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళి లో భాగంగా సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీస్ యంత్రాంగం ఎక్కడికక్కడ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఆధారాలు, సంబంధిత పత్రాలు లేని అక్రమ నగదు రవాణాను అరికట్టే ఉద్దేశంతో ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీ చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ నందు ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే మన్యం పులి పొద్దెం వీరయ్య వాహనాన్ని తనిఖీ చేసిన ఎస్ ఎస్ టి టీం అధికారులైన పినపాక వ్యవసాయ విస్తీర్ణ అధికారి కొమరం లక్ష్మణరావు, సిఆర్పిఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టడం జరిగింది.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

**-రూరల్ ఏఈ అమర్ సింగ్**



**తరంగాలు//మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ కరెంటు మరమ్మతులు చేయుట కొరకు 33 కెవి లైన్ ఎల్ సి తీసుకొనుట,మిర్యాలగూడ రూరల్ ఏఈ అమర్ సింగ్ మాట్లాడుతూ 33కేవీ అవంతిపురం ఫీడేర్(8.00 to 9.00), మరియు 33KV ఇదులగూడెం ఫీడేర్ (7.00 to 8.00), 11KV industrial – 3 మరియు 11కేవీ బదలపురం ఫీడర్స్ పరిధిలో రేపు అనగా గురువారం రోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 33 కె.వి కరెంటు లైన్ కింద లూజ్ లైన్లో లో కొత్త పోల్ ఎరెక్షన్ కొరకు వాటి పరిదిలో ఉన్న గ్రామాలు బాధలపురం, అవంతీ పురం, ఇండస్ట్రియల్-3 లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున కరెంటు గృహ వినియోగదారులు మరియు వాణిజ్య వినియోగదారులు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించగలరు.

# తీగరాజుపల్లి లో మేడే కార్మికుల దినోత్సవం

**తరంగాలు-సంగెం**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా తీగరాజు పల్లి లో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కార్మిక నాయకులు, రంగరాజు శ్రీనివాస్, మేడే వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికుల పని సమయం తగ్గించాలనే నినాదంతో కార్మికులు చేసిన ఉద్యమాన్ని పెట్టుబడిదారీ వర్గాలు అణచివేసి కార్మికుల పైకి తూటాలు పేల్చారని ఆ ఉద్యమంలో కార్మికులు చిందించిన రక్తంలోంచి పుట్టిందే మేడే దినోత్సవం అని ఆ కారణంగానే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా ఈ రోజును జరుపుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను



అవలంబించి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, కార్మికులకు ఉన్న ఎనిమిది గంటల పని సమయాన్ని పెంచి 12 గంటలు పని చేసే విధంగా నల్ల చట్టాలు చేసి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు. అంతేకాకుండా కార్మికులకు తగిన వేతనాలు ఇవ్వకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్న వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 8 గంటల పని సమయం, తగిన వేతనాలు కల్పించి ఆ విధంగా చట్టాలు చేసి అమలుపరచాలని ఈ సందర్భంగా కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు దద్దు దూడయ్య గజ్జల శేఖర్ ఆటో యూనియన్ సభ్యులు హమాలి లు పాల్గొని కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

## -మైనారిటీ నాయకులు అంజాద్...



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు నన్ను గుర్తించి నాపై నమ్మకం తో నియోజక వర్గ మైనారిటీ సెల్ నాయకుడిగా ఎంపిక చేసినందుకు నేను ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞుడుగా ఉంటానని మహమ్మద్ అంజాద్ తెలిపారు. బుధవారం రోజు ఆరేపల్లిలో జరిగిన చేరికల కార్యక్రమం లో వివిధ పార్టీల నుండి సుమారు ఐదు వందల మంది కార్యకర్తలు మహమ్మద్ అంజాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అంజాద్ లాంటి యువకులు ఇంత చురుకుగా పాల్గొనడం పార్లమెంట్ ఎన్నికలకు శుభసూచకం అని అన్నారు. వరంగల్ పార్లమెంట్ సీటును ఖచ్చితంగా కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ..

# ఘనంగా మేడే వేడుకలు



**పినపాక/తరంగాలు**
ప్రపంచ కార్మికుల దినోత్సవం పురష్కరించుకోని మేడే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో హమాలీ వర్కర్లు ఏడూళ్ళ బయ్యారం సెంటర్ లోని ,కార్యలయం వద్ద జెండాను ప్రెసిడెంట్ అనిమి రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి మండల అధ్యక్షుడు తోగూటి కూమర్,సి.పి.ఐ జాయింట్ సెక్రటరీ గడ్డం వెంకట చారి,హమలీ వర్కర్లు కాసు,జంపయ్య,గణేష్,పాపాల వీరయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు






**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, వెబ్ క్యాస్టింగ్, తదితర అంశాల పై పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో తుది ఓటరి జాబితా రూపొందించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేయడం జరిగిందని అన్నారు. 796 మంది హెూం ఓటింగ్ లో పాల్గొంటున్నారని, మే 3 నుంచి మే 8 వరకు హెూం ఓటింగ్ పూర్తి చేసేందుకు బృందాలను ఏర్పాటు చేశామని, హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే 12,000 సిబ్బంది కోసం నియోజకవర్గాల ఆర్డీవో కార్యాలయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 55 శాతం మంది ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, వెబ్ కాస్టింగ్, పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుండి ఈవీఎంల సేకరణకు ఏనుమాముల మార్కెట్ గోడౌన్లలలోస్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేశామని, అందంగా ఈసీఎల్ నుండి స్వీకరించిన బ్యాలెట్ యూనిట్లకు మొదటి దశ పరిశీలన నిర్వహించిన తదుపరి రెండవ రాండమైజైన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయిస్తామన్నారు. 352 మైక్రో అబ్జర్వర్లకు ఈరోజు నుండి శిక్షణ ఇవ్వడం జరిగిందని రెండవ విడత ఈనెల 8వ తేదీ నిర్వహిస్తామన్నారు. కలెక్టరేట్లో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1950 సి విజిల్ ఎన్డీఎస్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదు లపై త్వరితంగా పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా సువిధ ద్వారా అనుమతులను సకాలంలో మంజూరు చేస్తున్నామన్నారు.కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను ఏనుమాముల మార్కెట్ యార్డులో అబ్జర్వర్ల సమక్షంలో పరిశీలించి ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు.ఈ విసి లో హన్మకొండ ఆదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డి ఆర్ ఓ శ్రీనివాస్,కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, చంద్ర శేఖర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరము ప్రారంభోత్సవం

## – జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ తోట సురేష్





**తరంగాలు / నరసింహుల పేట**
నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామంలో జిల్లా కలెక్టర్, డి ఎస్ డి ఓ ఆదేశాల మేరకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ తోట సురేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో జానకిరామ్ వరప్రసాద్ దేవేందర్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమానికి విజయవంతం చేశారు.వేసవి శిక్షణ శిబిరం మే 31 వ తేదీ వరకు కొనసాగుతుంది. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు వినియోగించుకోవాలని సెక్రటరీ సురేష్ చెప్పడం జరిగింది.

# వరంగల్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ కడియం కావ్య





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
వరంగల్ ఓ సిటిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా.కడియం కావ్యపాల్గొన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కొండా సురేఖ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డా. కడియం కావ్య కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంమతతత్వ పార్టీల మాటలు నమ్మద్దు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి.నరేంద్ర మోడి భక్షకుడు.బిజెపి పదేళ్ల పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదు.బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోంది.మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదానీ, అంబానీలకు అండగా మోదీ నిలుస్తున్నారు.వారి ప్రయోజనాల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు.బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశంలో కుల మతాల మధ్య విద్వేషాలు పెరిగాయే తప్ప అభివృద్ధి జరగలేదు.దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెప్పాలి.రాహుల్ గాంధీ ప్రదాని ఐతే దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయి.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపోందించింది.దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కుల గణన నిర్వహణ ఎస్?సీ, ఎస్?టీ, ఓబీసీలకు 50శాతం ఇస్తున్న రిజర్వేషన్? పరిమితి? పెంచుకుందాం.మీ ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలి అని కడియం కావ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వాలి



**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం :-**
మండల కేంద్రము లో స్థానిక వేపచెట్టు సెంటర్ నందు సిఐటియూ ఆధ్వర్యంలో" మేడే " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమం సందర్భంగా సిఐటియూ మండల కార్యదర్శి కట్ల. నరసింహాచారి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ యొక్క జరిగిన కార్యక్రమానికి సీపియం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం.వాసు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి. శ్రీను ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న పనికి తగిన వేతనం ఇవ్వాలని, కార్మికులకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు తగిన సదుపాయాలు కల్పించాలని,ప్రతి కార్మికునికి ఆరోగ్య భద్రత కల్పించాలని, డిమాండ్ చేశారు , మేడే కార్మికులకు, అసలైన పండుగ రోజు అని, కార్మికులు ఐక్యంగా ఉండి వారి హక్కులను కాపాడు కోవడానికి అందరు పాల్గొనాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో కార్మిక నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# నేతకాని సంఘాల కృషి ఫలితమే ప్రభుత్వ గెజిట్ లో నెట్ కాని పోయి నేతకాని గా మారింది

-తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని.
-కుల పేరులోని అచ్చు తప్పుని సరి చేసి నేతకాని మార్చిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు.



**తరంగాలు/వెంకటాపురం:-**
ప్రభుత్వ గెజిట్ లో మా కుల పేరు నెట్కాని ఉండేదని, అట్టి అచ్చు తప్పుని సరి చేసి నేతకాని గా మార్చిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు, ప్రభుత్వ అధికారులకు తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని ధన్యవాదములు తెలిపుతూ, వెంకటాపురం లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, అంబేద్కర్ సెంటర్ లో ఉన్న అందరికీ మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్న, మా కుల పేరు నెట్ కాని గా ఉండేదని, మా కుల పేరు నేతకాని అని, నెట్ కాని అనే అచ్చు తప్పుని సరి చేసి నేతకాని గా మార్చాలని తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్ లకు , మంత్రులకు వినతి పత్రం తో విన్నవించుకోవడం జరిగిందని, 15 రోజుల తేడాతో ఇట్టి విషయం పై ప్రజాభవన్ లో రెండు సార్లు దరఖాస్తు పెట్టడం జరిగిందని , మా కుల సంఘాల పోరాట ఫలితంగా ఈరోజు నెట్కాని పోయి మా కుల పేరు నేతకాని గా రావడం. చాలా సంతోషంగా ఉందని , హర్షం వ్యక్తం చేశారు. మాకు సహకరించి, మా కుల పేరు సరి చేసిన ప్రతి ఒక్క అధికారికి, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## మేడే రోజున బొజ్జన్న పేటలో ఉపాధి కూలీలతో పనులు



**తరంగాలు /నర్సింహుల పేట**
మేడే రోజు నర్సింహుల పేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో బుధవారం ఉపాధి కూలీలతో ఉపాధి పనులు చేపించారు.ఏపీఓ నిర్లక్ష్యమా లేక ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యమా తెలియాల్సి వస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా మేడే వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంటే మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ఉపాధి పనులు చేపించడంతో పలు సంఘాలు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను విస్మరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సోమయ్య సేవలు మరువలేనివి

### -టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సన్మానం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన సోమయ్య ను టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా శాలువా బొకేలతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా టిఎన్జిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ సోమయ్య తన 30 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో చిన్న స్థాయి నుండి ఉద్యోగ ప్రస్థానం మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదిగి నేడు సీనియర్ అసిస్టెంట్ గా పదవీ విరమణ పొందడం చాలా అభినందనీయమని, తన ఉద్యోగానికి,సంఘానికి చేసిన సేవలను కొనియాడారు.అదేవిధంగా శేష జీవితంలో ఆనందమయంతో, ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు. పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సోమయ్య ఉద్యోగం పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకన్న జిల్లా బాధ్యులు గద్దల రాజు మధు గణేష్ భరత్ వరంగల్ టీఎన్జీవోస్ ఎడ్యుకేషన్ ఫోరం ప్రెసిడెంట్ శ్రీనివాస్ ప్రాంతీయ పాఠశాల విద్య కార్యాలయ ఏడి రంగయ్య నాయుడు, కార్యాలయ సిబ్బంది సంఘ బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చరిత్ర తిరగ రాసిన ఏస్.ఆర్. గోపాల్ పూర్ పదవ తరగతి విద్యార్థులు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హన్మకొండ జిల్లాలోని ఏప్రిల్ 30 వ తారీఖున . ఎస్. ఎస్.సి బోర్డు విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణులైయినారు.ఇందులో ఏనమిది మంది విద్యార్థులు 10/10 జి పి ఎ సాదించారు. చరిత్రను తానే తిరుగా రాస్తు మరో సారి ఎస్.ఆర్.లో చరిత్ర సృష్టించారు. విద్యార్థులు వంగా సౌమ్య,ఇమ్మడి సింధు,నమిండ్ల అక్షిత,బి అక్షిత్ వర్ధన్, ఊడపల్లి సంజన, సేపల్లె కీర్తన,పాలిక శ్రీవర్ధిత,రచ్చ ప్రసన్నైన లను ఎస్.ఆర్ గ్రూపు ఆఫ్ చైర్మన్ ఎలగండుల. వరదా రెడ్డ , డి జి ఎం లక్ష్మి ప్రన్న, రము వర్వనన్, ప్రిన్సిపాల్, వైన్ ప్రతిపాల్, ఉపాద్యాయులు విద్యార్థులను భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవుల్లో రాణించాలని అభినందించారు.

## నల్లగొండలో ఎగిరేది గులాబీ జెండానే

**తరంగాలు-సూర్యాపేట,**



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం పాచ్యా నాయక్ తండాలో నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. నల్లగొండ, భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయని ప్రజలు వాపోతున్నారు. కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ సంజీవ నాయక్, పార్టీ అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, సత్యం, గోవిందరెడ్డి, బాలాజీ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాకర్స్ తో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య , స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ జే ఎన్ ఎస్ స్టేడియంలో మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా డా.కడియం కావ్య అక్కడి వాకర్స్ తో ముచ్చటించారు. అక్కడికి వచ్చిన చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. అక్కడి ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులతో షటిల్ ఆడారు.అనంతరం బాలసముద్రం లోని వెజిటేబుల్ మార్కెట్ లో పండ్లు, కూరగాయలు, ఆకు కూరల అమ్మే రైతులు, వ్యాపారులతో మాట్లాడి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. అక్కడ ఉన్నవారంతా కడియం కావ్య ని పలకరించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమానికి మారుపేరని తెలిపారు. ఇప్పటికే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందని, కేంద్రంలోనూ రాహుల్ గాంధీసారథ్యంలో దేశ ప్రజలకు మంచి పాలన అందనుందని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, నాకు మీ అందరూ మద్దతిచ్చి మనందరి గెలుపు కోసం చెయ్యి గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ప్రజలతో మమేకమై పనిచేస్తానని డాక్టర్ కడియం కావ్య భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

-పార్లమెంట్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి వీడియా కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**తరంగాలు /మహబూబాబాద్**
రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల మే13 న పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్న సందర్భంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి రాష్ట్రం లోని జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి సమావేశ మందిరం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో,



ఎం.డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మే13 న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు తమ పార్లమెంట్ పరిధిలోని ఏర్పాట్లపై ప్రతీ ఒక్క జిల్లా ఎన్నికల అధికారులు వివరాలు తెలియజేశారు. ఇందులో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరిస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ లో నామినేషన్ దాఖలు చేసిన వారిలో అభ్యర్థుల ఫైనలైజేషన్, గుర్తుల కేటాయింపు,ఈవియం బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాలలో సిసి కెమెరాల వెబ్ క్యాస్టింగ్,ఎలక్టరోల్ సమాచారం, ఈవియం ర్యా%శీ%డమైజేషన్, కమిషనింగ్, వులనరబుల్ మ్యాపింగ్, సీ విజిల్ కంప్లైంట్స్, సువిధ దరఖాస్తుల అనుమతులు, ఎన్నికలకు నియమించిన సిబ్బంది వివరాలు,ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు, ఎక్స్పెండించర్ వివరాలు, మీడియా సర్టిఫికేషన్, రూట్ వివరాలు, 12.డి ఓటర్ల తుది జాబితా వంటి వివిధ అంశాలపై వివరించారు. ఈ వీడియో సమావేశంలో ఎం.సిసి నోడల్ అధికారి నర్మద, ఎక్స్పెండించర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి జీనుగు మరియన్న, మ్యాన్ పవర్ నోడల్ అధికారి సుబ్బారావు, సంక్షేమ నోడల్ అధికారి నాగవాణి, డి.డబ్ల్యుఓ వరలక్ష్మి, అడిషనల్ డి.ఆర్.డి.ఏ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానము

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మడికొండ పాఠశాలలో 9.5, జి పి ఎ సాధించిన సి హెచ్. శృతి తోపాటు 9.3 జి పి ఎ సాధించిన జి. మేఘన, 9.2 జి పి ఎ సాధించిన ఏ రోహన్, 9.0 జి పి ఎ సాధించిన కే -పావని లను పాఠశాల పృధానోపాధ్యాయురాలు బి.సంధ్యారాణి, ఎస్ ఐ రాజబాబు జి.జయరాజ్ హెడ్ కానిస్టేబుల్ విద్యార్థులను అభినందించి, శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా నిలవాలని మంచి చదువు తో పాటు ఉన్నత స్థానాలలో స్థిరపడాలని ఆశీర్వందించారు. 95 శాతం ఫలితాలు సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయ బంధాన్ని అభినందించారు.



తరంగాలు
Tharangalu Daily News Paper

# విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ దొంగతనానికి కారకుడైన వైస్ ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలి

**-యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాజేష్ నాయక్**




**తరంగాలు హన్మకొండ /సిద్దిపేట ప్రతినిధి**

విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ దొంగతనానికి కారకుడైన వైస్ ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జిల్లెల గడ్డ గురుకులంలో బియ్యం దొంగతనానికి పాల్పడిన వారందరినీ విధుల నుంచి తొలగించాలని ఆర్ సి ఓ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జిల్లెల గడ్డలో ఉన్న గిరిజన బాలుర గురుకులం సి ఓ ఈ లో 10కింటల బియ్యం, నిత్యవసర సరుకులు స్వాహా చేయడం పట్ల వారు మండిపడ్డారు మారుమూల ప్రాంతాల నుంచి చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు మూడు పూటలా భోజనం పెట్టాల్సిన వారే ఇలా బియ్యం ఇతర నిత్యవసర సరుకులు మాయం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. విద్యార్థులకు, కిందిస్థాయి వారిపై పర్యవేక్షణ లేకపోవడం వారిని ఏమాత్రం పట్టించుకోకపోవడం పట్ల వైస్ ప్రిన్సిపాల్ వ్యవహారశైలి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది వైస్ ప్రిన్సిపల్ దొంగతనానికి ఆజ్యం పోసి వారిని ప్రోత్సహించడంలో ముందు వరుసలో ఉన్నారని కాబట్టి తక్షణమే వైస్ ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని అదేవిధంగా స్టోర్ ఇన్చార్జి, కిందిస్థాయి వర్కర్లను, బాధ్యులపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులు అందరిని విధుల నుంచి తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఫిర్యాదును అందజేస్తామని తెలిపారు కరాబైన వస్తువులు మరి పాత వస్తువుల పేరుతో వివిధ రకాల బియ్యం ఇతర సామాగ్రిలను తరలించడం సిగ్గుచేటు అని అన్నారు వీటన్నిటికీ ప్రధాన కారణం వైస్ ప్రిన్సిపాల్ అయినప్పటికీ తప్పించుకోవడం కోసం ఇతరులపై నెట్టి వేయడం సరైనది కాదని అన్నారు కాబట్టి వెంటనే వైస్ ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గురుకులాలపై ప్రత్యేకమైన కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణకు బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు


**-వైరల్‌గా మారిన సిఎం రేవంత్ ట్వీట్**

**తరంగాలు-హైదరాబాద్,**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రస్తుత పాలనపై బీజేపీ విమర్శలు పేలుతుండగా.. కేంద్రంలో బీజేపీ పాలనపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా బీజేపీని ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఓ ట్వీట్ వైరల్‌గా మారింది. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చింది 'గాడిద గుడ్డు' తప్ప అంటూ సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడింది బీజేపీనే అంటూ రేవంత్ విరుచుకుపడ్డారు. 'గాడిద గుడ్డు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది..ఇటీవల కాంగ్రెస్ గాడిదగుడ్డు అంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ట్వీట్ ఇలా సాగింది. తెలంగాణ అడిగింది?...పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హోదా. కానీ బీజేపీ ఇచ్చింది...'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ...బీజేపీ ఇచ్చింది..'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ..బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..కృష్ణా, గోదావరిలో వాటాల పంపకం.. బీజేపీ ఇచ్చింది.. 'గాడిద గుడ్డు'.తెలంగాణ అడిగింది...మేడారం జాతరకు జాతీయహోదా, కానీ బీజేపీ ఇచ్చింది ..'గాడిద గుడ్డు' తెలంగాణ అభివృద్ధికి బీజేపీనే అడ్డు, పదేండ్ల మోడీ పాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద 'గాడిద గుడ్డు' అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

# మహబూబాబాద్ జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ సంచలన తీర్పు.

**-అడ్వకేట్ కి ఐదు సంవత్సరాల జైలు శిక్ష ..**
**-ఒకేసారి రెండు జరిమానాలు విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్..**
**-సెక్షన్ 7 తీ/ష, 8 ఫోక్సో యాక్ట్ ప్రకారం పదివేల జరిమానా జరిమానా కట్టని యెడల మరో అదనంగా మూడు నెలలు జైలు శిక్ష..**
**-సెక్షన్ 323 ఖ్రూజ ప్రకారం వేయి రూపాయల జరిమానా, జరిమానా కట్టని యెడల మరో రెండు వారాల జైలు శిక్ష..**
**-ఏకకాలంలోనే జిల్లాలో సంచలన తీర్పు ఇచ్చిన ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్..**



**తరంగాలు /మహబూబాబాద్**




మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రానికి చెందిన 14 సంవత్సరాల మైనర్ బాలికను ఇంటి పక్కనే ఉన్న తేజవత్ రమేష్ అనే న్యాయవాది వయస్సు (40) అత్యాచారయత్నం చేశారని మైనర్ బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో చట్ట ప్రకారం ఫోక్సో కేసు నమోదు చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు లో విచారణ అనంతరం ప్రధాన న్యాయమూర్తి, తేజవత్ రమేష్ అనే నిందిత న్యాయవాదికి, ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు ఏకకాలంలో రెండు శిక్షలు సెక్షన్ 7 %తీ/ష%, 8 ఫోక్సో యాక్ట్ ప్రకారం పదివేల జరిమానా, జరిమానా కట్టని యెడల అదనంగా మూడు నెలలు జైలు శిక్ష , మరియు సెక్షన్ 323 %ఖ్రూజ% ప్రకారం వేయి రూపాయల జరిమానా లేదా రెండు వారాల జైలు శిక్ష, విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్. జిల్లాలోనే సంచలనంగా తీర్పు ఇచ్చినట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

# నడిరోడ్డు పై ఆక్రమణ పట్టించుకోని అధికారులు

**తరంగాలు-డిండి**

డిండి మండల కేంద్రంలోని ఆంధ్రాబ్యాంక్ ముందు రోడ్డును ఆక్రమించి డబ్బా వేశారు దీనిపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆ కాలని వాసులు పలు మార్లు పిర్యాదు చేశారు ఈ సంగతిని అధికారులు కనీసం పట్టించుకోవట్లేదు అని, రోడ్డు ఆక్రమణకు గురి అయిన తమకేం సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు వాపోయారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోని డబ్బాను తొలగించాలని ఆ కాలనీ వాసులు కోరారు



# ఘనంగా సుందరయ్య 111జయంతి

**-ఈ తరం యువతకి సుందరయ్య జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం**
**-కె వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**




కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ్ నగర్ లోని జిల్లా కార్యాలయంలో సుందరయ్య 111జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ తరం యువతకి సుందరయ్య జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కే వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా మే డే కార్యక్రమాన్ని కార్మికుల ఐక్యతని,కార్మికుల యొక్క హక్కులని,కార్మికుల యొక్క వ్యతిరేక విధానాలని గుర్తు చేసుకుంటూ కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నిర్వహించే మేడే నే కార్మికుల పండుగ దినోత్సవం గా కార్మికులు భావిస్తారు. కానీ ఈరోజు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతి కూడా అని గుర్తు చేశారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో 14 సంవత్సరాల బాలునిగా పాల్గొని భారతదేశం స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరూ ఎలా జీవించాలి అని తన చివరి శ్వాస ఉన్నంతవరకు కమ్యూనిస్టు ఉద్యమంలో కార్మికుల,కర్షకుల శ్రామికుల,వ్యవసాయ కూలీల,రైతు కూలీల,సమస్యల కోసం కనీస వేతనం కోసం వారి యొక్క కుల వివక్షత అంటరానితనం నిర్మూలించ బడాలని అనునిత్యం తన జీవితాన్ని త్యాగం చేసి సుందర్ రామిరెడ్డి గా ఉన్న పేరును సుందరయ్య.. గా మార్చుకొని పిల్లలను కంటే ఎక్కడ స్వార్థం వస్తదో అని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన నిడారంబర నిస్వార్థ ,పరుడైన సుందరయ్య గురించి ఎన్ని చెప్పినా తక్కువనే తను దళితులని మంచినీళ్ళ బావిలా దగ్గరికి రానివ్వకుండా అలాగే కూలి వేతనం సరియైన పాత్రతో ఇవ్వని పరిస్థితులు తన ఇంటి నుండే జరుగుతున్న వివక్షత రూపాలని దృష్టిలో పెట్టుకొని మొట్టమొదటగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని భారతదేశంలో నిర్మాణం చేపట్టి శ్రామికుల కోసం,కష్టజీవుల, కోసం ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పార్లమెంటుకు సభ్యునిగా సైకిల్ మీద వెళ్లి ఎంతో మందికి ఆదర్శవంతంగా జీవించిన తన జీవితం ఇప్పుడున్న యువతకి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఉండాలని ఆయన అన్నారు అప్పుడు మాత్రమే కష్టజీవులు, కార్మికులు, ఐక్యంగా ముందుకు సాగుతారని ఈ యొక్క ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సరైన అవగాహనతో పోరాటాలని రూపకల్పన చేసి కార్మికుల హక్కులను సాధించుకోవడం కోసం సుందరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలైన కోరారు ఈ యొక్క జయంతి కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి హర్షం రామ్ కి,జిల్లా కమిటీ సభ్యులు కోడేపాక సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

**-మేడే సాక్షిగా శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు**
**-ఎన్ హెచ్ ఎం ఉద్యోగులపై ఎందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తుంది**
**-జీతాలు పస్తులు ఉంటున్న ఉద్యోగుల కుటుంబాలు**
**-ఉద్యోగులపై కనికరం చూపుని ప్రభుత్వం**
**-కార్మికులను కష్టాల్లో దింపుతున్నది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమే**



రామ రాజేష్ ఖన్నా
NHM రాష్ట్ర ప్రధాన కార్యదర్శి


**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఎన్. హెచ్. ఎం.2018లో 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని, నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 17541 ఉద్యోగులందరికీ ప్రభుత్వం మార్చి నెల వేతనం,7 నెలల పి.ఆర్.సి.ఏరియర్స్ మార్చి,ఏప్రిల్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కోరారు. ఈ సందర్భంగా రాజేష్ కన్నా మాట్లాడుతూ 2018లో 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నష్టపోయిన ఉద్యోగుల ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ మేనేజర్, అకౌంటెంట్, ఎం.ఎన్.ఓ, వాచ్ మెన్, స్వీపర్, బ్లాక్ లెవెల్ అకౌంటెంట్స్, బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాప్, ఎస్.ఎన్. సి.యు. డాటా ఎంట్రీ ఆపరేటర్ , డిస్టిక్ ఎర్లీ ఎంట్రవెన్షన్ సెంటర్ లో డెంటల్ టెక్నీషియన్ , సోషల్ వర్కర్, ఆర్.కే.ఎస్.కే. మరియు న్యూట్రిషన్ కౌన్సిలర్ , ఎన్.సి.డి. కౌన్సిలర్, ఓ.టి. టెక్నీషియన్/ ఓ.టి అసిస్టెంట్, ఎస్.ఎన్.సి యు సపోర్టింగ్ స్టాప్, బ్లడ్ బ్యాంక్ లో డి.ఈ.ఓ, డ్రైవర్స్ ,టీ. - హబ్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ అటెండర్ ,పి.హెచ్.సి. డాటా ఎంట్రీ ఆపరేటర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంటిజెంటీ వర్కర్స్, ఎన్.ఆర్.సి. సపోర్టింగ్ స్టాఫ్ ,ఆయుష్ ఎస్.ఎన్.ఓ/ఎం.ఎన్.ఓ. ,ఎం.సి.హెచ్. హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్, వాచ్ మెన్, స్లీపర్స్ ,ఎస్.ఎన్.సి.యు సపోర్టింగ్ స్టాప్, ఫిజియోథెరపిస్ట్, ఎస్.టి.ఎల్.ఎస్.టీ.బీ.ఆల్ క్యాడర్స్ ,లేప్రోసి ఆల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్స్ , అండ్ వీరందరికీ తక్కువ వేతనం వస్తున్నాయి వీరందరూ కూడా 510 జీవోలో మిస్ అయినవాళ్లు ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలి,మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా ప్రక్షాళన చేసి రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.




## ఇదే ఓరచూపుతో కుర్రాళ్ల మనసులు దోచేసింది..

సినిమా ఇండస్ట్రీలో ముద్దుగుమ్మలు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. కొత్త హీరోయిన్స్ అయినా కూడా గ్లామర్ రోల్స్ కంటే నటనకు ప్రాధాన్యత క్యారెక్టర్స్ ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు. పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా ఇటీవలే ఓ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. పై ఫొటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఒకే ఒక్క సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.? ఒక్క సినిమాతో కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది ఈ చిన్నది. ఇలాంటి లవర్ మనకు ఉంటే బాగుంటుంది అని అనిపించేలా చేసింది ఆమె. ఇటీవలే చిన్న సినిమాగా వచ్చి మంచి విజయం సాధించిన సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు. సుహాస్ హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో సుహాస్ కు జోడీగా నటించింది.. శివాని నాగారం. దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీతో ప్రేక్షకులను మెప్పించాడు సుహాస్. ఈసినిమాలో హీరోయిన్ గా నటించిన శివాని క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ఆడియన్స్ మనసులని దోచేసింది. అలాగే అన్ని ఎమోషన్స్ ను చక్కగా పలికించింది. శివాని సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. శివాని మంచి క్లాసిక్ డాన్సర్, అలాగే సింగర్ గాను మంచి ప్రతిభను కూడా చాటుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా సక్సెస్ తర్వాత ఈ చిన్నదానికి క్రేజీ ఆఫర్స్ వస్తున్నాయని తెలుస్తోంది.



## నేడు హరిహరవీరమల్లు టీజర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్‌లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్‌రావు నిర్మిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' ఈ సినిమాకు సంబంధించి ఇటీవల మేకర్స్ ఓ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో టీజర్ విడుదల అని తెలిపిన మేకర్స్.. తాజాగా టీజర్ ఎప్పుడు విడుదల కాబోతుందో తెలియజేశారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్‌కు సంబంధించి తాజాగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. టీజర్‌ని గురువారం అంటే 2వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలుపుతూ.. ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్‌లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వీరమల్లు' గెటప్ షెడ్ కనిపిస్తోంది. చేతిలో పవర్ ఫుల్ కత్తితో యుద్దానికి సిద్ధమైన సైనికుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఆగిపోయినట్లుగా ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీ కావడంతో.. ఇక ఈ సినిమా సెట్స్‌కి వెళ్లడమే కష్టమే అనేలా వచ్చిన వార్తలకు నిర్మాత ఏఎం రత్నం.. ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు టీజర్ వదిలి.. అలాంటి వార్తలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయబోతున్నారు. ఎన్నికల అనంతరం పవన్ కళ్యాణ్ ఈ సినిమా బ్యాలెన్స్ షూట్‌లో పాల్గొనున్నారని తెలుస్తోంది. టీజర్ గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది.పవన్ కళ్యాణ్ కెరీర్‌లో తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరిహరవీరమల్లు రెండు పార్టులుగా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కళ్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు కూడా చేస్తున్నాడు.



## పూజాహెగ్డే నెక్స్ట్ సినిమా తమిళ్ రీమేక్ కాదట..!

హిందీ సినీ పరిశ్రమలో వన్ ఆఫ్ ది లీడింగ్ నిర్మాతగా, డైరెక్టర్‌గా, రైటర్‌గా కొనసాగుతున్నారు సాజిద్ నదియావాలా ఈ స్టార్ డైరెక్టర్ ఎక్కువగా దక్షిణాది సినిమాలను హిందీలో రీమేక్ చేస్తుంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆర్‌ఎక్స్ 100 సినిమాతో అహాన్ శెట్టిని గ్రాండ్‌గా ఇండస్ట్రీకి పరిచయం చేశాడు. అయితే ఊహించని విధంగా ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. తాజాగా సాజిద్ నదియావాలా సంకి టైటిల్‌తో తెరకెక్కిస్తున్న సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని తెలిసిందే. సంకిలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం జయం రవి నటించిన తమిళ హిట్ చిత్రం చాఝఅస్త్రష్టు మీఖతీబ కు రీమేక్ అని ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే తాజాగా మరో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. సంకి కోలీవుడ్ రీమేక్ కాదని.. తెలుగు సినిమా రీమేక్ అంటూ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ సినిమా ఏంటనేది మాత్రం సస్పెన్స్ లో ఉంది. చాలా రోజులుగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న పూజాహెగ్డేకు ఈ సినిమా ఏవిధంగా కలిసొస్తుందో చూడాలి మరి. పూజాహెగ్డే ప్రస్తుతం రోషన్ ఆండ్రీవ్స్ డైరెక్షన్‌లో రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ దేవలో నటిస్తోంది. బాలీవుడ్ యాక్టర్ షాహిద్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు.



## ట్రెండింగ్ అవుతున్న పుష్ప సింగిల్ ప్రోమో లుక్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప.. ది రూల్ . ఈ మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇస్తూ ఫస్ట్ సింగిల్ ప్రోమో పుష్ప ను లాంఛ్ చేయగా.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫుల్ సాంగ్ లాంఛ్ కంటే ముందు ఏదో ఒక లుక్ విడుదల చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. ఇండియా మాస్ సెన్సేషన్ పుష్పరాజ్ ఇక్కడ.. బ్లాక్ బస్టర్ సాంగ్‌తో స్వాగతం పలుకుదాం.. అంటూ సుమోలో నుంచి స్టైలిష్‌గా దిగుతున్న లుక్ పుష్ప పుష్ప సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది. ఇవాళ సాయంత్రం 5:04 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతోపాటు బెంగాలీ భాషల్లో విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన తాజా స్టిల్ ట్రెండింగ్ అవుతోంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తు?న్నాడు. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**